ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

- కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ 'ఆరోగ్యశ్రీ' వైద్యసేవలు
- ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం
- 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరంలో ఎమ్మెల్సీ భరత్


జగనన్న ఆరోగ్య సురక్ష కిట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్సీ భరత్, నాయకులు, అధికారులు

శాంతిపురం: జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్, విలేజ్ హెల్త్ క్లినిక్ వంటి వినూత్న కార్యక్రమాలతో రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. బుధవారం మండలంలోని సొన్నేగానిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఈ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు ఏమాత్రమూ భారం లేకుండా అందరికీ నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తెచ్చిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. గుండెపోటుకు గురైన వారికి తక్షణం వేయాల్సిన రూ.40 వేల విలువైన సూది మందును కూడా ఉచితంగా ఇస్తోందని, పసి పిల్లలు మొదలు వృద్ధుల వరకూ వచ్చే అన్ని వ్యాధులను వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చి కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం పొందే వెసులుబాటును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారని చెప్పారు. శిబిరంలో వైద్యాధికారులు ఎమ్మెల్సీకి రక్తపోటు, మధుమేహం పరీక్షలను చేశారు. అలాగే మొత్తం 275మందికి వైద్య పరీక్షలు చేశారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను ఎమ్మెల్సీ అందజేశారు. కార్యక్రమంలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరినాథ్, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, సర్పంచ్ పుష్ప, ఎంపీడీఓ హేమమాలిని, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణమూర్తి, వైద్యాధికారి డాక్టర్ వంశి, ఎంపీటీసీ లోకనాథరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవినాయక్, నాయకులు పాల్గొన్నారు.

గుడుపల్లెలో..


గుడుపల్లె: శెట్టిపల్లెలో..

గుడుపల్లె: మండలంలోని శెట్టిపల్లెలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ భరత్ ప్రారంభించి మాట్లాడారు. గుడుపల్లె పీహెచ్‌సీ డాక్టర్లు యశ్వంత్, నందినితోపాటు మరో ఆరుగురు డాక్టర్లు మొత్తం 268 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. అలాగే దృష్టి సమస్యలతో బాధపడుతున్న 45మందికి కళ్లద్దాలను ఎమ్మెల్సీ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, ఎంపీడీఓ తాజ్ మస్రూర్, నాయకులు మునెప్ప పాల్గొన్నారు.

రాష్ట్రానికి జగనన్న ఎంతో అవసరం


సమావేశంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

- ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవసరం ఎంతో ఉందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులతో ఆయన పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత టీడీపీ పాలనకు, ప్రస్తుతం జగనన్న పాలనకు ఉన్న తేడాను జనం గమనించి ఎవరి హయాంలో మేలు బాగా చేశారో బేరీజు వేస్తున్నారన్నారు. గతంలో అన్ని ప్రభుత్వ పథకాలు టీడీపీ నాయకుల కమీషన్లతో సాగాయని, టీడీపీ అధికారంలో ఉన్నంత కాలం నాయకులు బాగుపడ్డారేగానీ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. అయితే, జగనన్న పాలనలో నేరుగా ఇళ్ల ముంగిటకే సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని, బటన్ నొక్కగానే నేరుగా ప్రజలకే లబ్ధి చేకూరేలా సీఎం చర్యలు తీసుకున్నారన్నారు. దీంతో జనం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని నమ్ముతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లోనూ జగనన్న అవసరం రాష్ట్ర ప్రజానీకానికి ఉందని తెలియజేసేలా జనవాక్కును వినిపించాలని, ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం సైనికుల వలే కృషి చేయాలని పిలుపునిచ్చారు.

వీధి బాలలు, డ్రాపౌట్స్ గుర్తింపు


వీధి బాలలను గుర్తిస్తున్న అధికారులు

పలమనేరు: పట్టణంలో వీధిబాలలను గుర్తించి వారిని బడిలో చేర్పించేందుకు స్థానిక విద్యాశాఖ, ఐసీడీఎస్ అధికారులు బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండు, ఎంబీటీ రోడ్డు, వారపు సంత ప్రాంతం, గంగమ్మ గుడి వీధుల్లో ముగ్గురు వీధి బాలలు, ఇద్దరు డ్రాపౌట్స్‌ను గుర్తించారు. డ్రాపౌట్స్ తల్లిదండ్రులకు ఎంఈఓ లీలారాణి కౌన్సెలింగ్ ఇచ్చారు. చదువుకోవాల్సిన వయస్సులో విధిగా బడికి పంపాలని, పనులకు కాదని వారికి హితవు పలికారు. అలాగే, 14 ఏళ్లలోపు బాలలను ఎవరైనా పనుల్లో పెట్టుకుంటే రూ.50 వేల జరిమానా తప్పదని దుకాణదారులకు హెచ్చరించారు. వీధిబాలలను ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో చేర్పించి, వారి భవితకు బాటలు వేస్తామన్నారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ శాఖ అధికారులు, సచివాలయాల ఉద్యోగులు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

దాడి ఘటనపై కేసు నమోదు

సదుం: దాడి చేసిన సంఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ మారుతి బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు..సజ్జలవారిపల్లెలో విద్యుత్ స్తంభం నాటే విషయమై సుబ్రహ్మణ్యంకు గ్రామస్తులు శంకర, కార్తీక్, విజయ్‌కుమార్‌తో వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఆ ముగ్గురూ సుబ్రమణ్యంపై దాడి చేయడంతో గాయపడ్డాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ఆటో ఢీకొని ఆవుకు తీవ్రగాయాలు

చౌడేపల్లె: రోడ్డు దాటుతున్న ఆవును ఆటో ఢీకొన్న సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. వివరాలు..పెద్దకొండామర్రికు చెందిన దివాకర్ ఆవును మేతకోసం తోలుకెళ్లి ఇంటికి వెళుతున్నాడు. రోడ్డు పక్కనున్న ఆవును మితిమీరిన వేగంతో చౌడేపల్లె వైపు నుంచి బోయకొండ వైపు వెళ్తున్న ఆటో ఢీకొంది. ఈ సంఘటనలో ఆవు తీవ్రంగా గాయపడింది. ఆటో ముందరి భాగం దెబ్బతింది. పోలీసులు కేసు నమోదు చేశారు.

మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి మృతి


స్విమ్స్ మార్చురీ వద్ద రాజారెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

సోమల: మండలంలోని కామిరెడ్డిగారిపల్లెకు చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు, వైఎస్‌ఆర్‌సీపీ సీనియర్ నేత ఎల్‌కేటీ రాజారెడ్డి మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరణించారు. ఇది తెలుసుకున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్విమ్స్ మార్చురి వద్దకు వెళ్లి రాజారెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడరాదని, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన మృతికి రాజంపేట ఎంపీ పీవీ మిథున్ రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, ఉమ్మడి జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

రోడ్డు పనుల పరిశీలన


రోడ్డు పనులను పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్

వి.కోట: మండలంలోని జవునపల్లె పంచాయతీ నక్కనపల్లె నుంచి కర్ణాటక సరిహద్దు వరకు వరకు జెడ్పీ నిధులతో వేస్తున్న రోడ్డు పనులను బుధవారం జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పరిశీలించారు. కాంట్రాక్టర్లతో మాట్లాడారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. తదారులకు ఆయన పలు సూచనలు చేశారు.

నేడు వైఎస్సార్ టీఎఫ్ అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో గురువారం వైఎస్సార్ టీఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించనున్నట్టు ఆ అసోసియేషన్ జిల్లా గౌరవ సలహాదారు ఎస్.సోమచంద్రారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు తదితరులు హాజరవుతారని, నియోజకవర్గంలోని టీచర్లు దీనిని జయప్రదం చేయాలని కోరారు.

నాడు-నేడు పనుల పరిశీలన


చౌడేపల్లె: చారాలలో నాడు-నేడు పనులపై సమీక్షిస్తున్న ఎంపీపీ రామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు

చౌడేపల్లె: నాడు-నేడు పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీపీ రామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు ఆదేశించారు. బుధవారం చారాల ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనులు అలాగే జగనన్న గృహ నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులతో సమీక్షించారు. ఆ తర్వాత సచివాలయాన్ని తనిఖీ చేశారు. సచివాలయాన్ని తనిఖీ చేశారు. వలంటీర్లతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్, ఎంఈఓ కేశవరెడ్డి, ఇన్‌చార్జి హెచ్‌ఎం సుధాకర్, ఎంపీటీసీ శ్రీరాములు, మాజీ సర్పంచ్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.


నాడు-నేడు పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని నందవనం జూనియర్ కళాశాలలో నాడు-నేడు పథకం కింద నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు, ప్రహరీగోడ పనులను బుధవారం ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రజలంతా క్షేమంగా ఉండాలి


పుంగనూరు ఆలయం వద్ద మాట్లాడుతున్న శ్రీశ్రీ స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతిస్వామి

పుంగనూరు: ప్రజలందరూ సుఖసంతోషాలతో క్షేమంగా ఉండాలని శ్రీహరిహరపుర మఠ పీఠాధిపతి శ్రీశ్రీ స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి స్వామి ఆకాంక్షించారు. బుధవారం పట్టణంలోని కోనేటిపాళ్యెంలో ఉన్న శ్రీరామనాథతీర్థ సరస్వతి స్వామి 87వ ఆరాధన మహోత్సవాలను స్వామి వారు నిర్వహించారు. మఠంలో ప్రత్యేక పూజార్చనలు, హోమాలు చేశారు. శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని మాట్లాడారు. ప్రజలందరూ ద్వేషాలు వీడి, స్నేహభావంతో మెలగాలన్నారు. పలువురు పీఠాధిపతి ఆశీస్సులు పొందారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. తొలుత పీఠాధిపతికి ఆలయ ఈఓ మునీంద్రబాబు , సిబ్బంది స్వాగతం పలికారు. కార్యక్రమంలో రామనాథశర్మ, మురళి, రాజేష్, శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ ఆశయం

పుంగనూరు నియోజకవర్గం


పుంగనూరు: బోడేవారిపల్లెలో జగనన్న సురక్ష కరపత్రాలు విడుదల చేస్తున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్,


గంగవరం -3 సచివాలయంలో..

పుంగనూరు: గ్రామీణ ప్రాంతాల ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బోడేవారిపల్లెలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, ఎంపీడీఓ నారాయణ, తహసీల్దార్ సీతారామన్‌తో కలసి ఎంపీపీ ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. అనంతరం వైద్యాధికారులు ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ నరసింహులు, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగరాజారెడ్డి, పార్టీ నాయకులు చంద్రారెడ్డి యాదవ్, జయరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– అలాగే పట్టణంలోని తూర్పుమొగశాల అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఇదే కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, డీసీహెచ్‌ఎస్ రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, మున్సిపల్ వైస్ చైర్మన్లు లలిత, నాగేంద్ర, కౌన్సిలర్లు కిజర్‌ఖాన్, నరసింహులు, సాజిదాబేగం, భారతి, కాళిదాసు, రేష్మా, పార్టీ నాయకులు రమణ, కిషోర్, సలామత్, రాజేష్, సూరి, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బత్తలాపురంలో..

చౌడేపల్లె: మండలంలోని గడ్డంవారిపల్లె పంచాయతీ బత్తలాపురం ఎంపీపీ స్కూల్ ఆవరణలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించనున్నట్టు సర్పంచ్ భాగ్యవతి తెలిపారు.

శీలంవారిపల్లెలో..

సోమల: మండలంలోని 81 చిన్న ఉప్పరపల్లె పంచాయతీ శీలంవారిపల్లెలో సర్పంచ్ శీలం సిద్ధులమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు సరస్వతమ్మ ఆధ్వర్యంలో సోమల పీహెచ్‌సీ వైద్యాధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు మాట్లాడారు. అనంతరం రోగులకు వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ నాగరాజ, తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి, వైద్యాధికారులు జయసింహా, విజయలక్ష్మి, నీలిమ, బాలాజి, వైస్ ఎంపీపీ ప్రభాకర, నాగభూషణం రెడ్డి, జిల్లా కార్యదర్శి శీలం భాస్కర్, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు, వాటర్‌షెడ్ చైర్‌పర్సన్ పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపల్లెలో 304మందికి వైద్య పరీక్షలు

సదుం: మండలంలోని గాండ్లపల్లెలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 304 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప ప్రారంభించారు. సర్పంచ్ రెడ్డిదీప, వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, ఎంపీడీఓ వరప్రసాద్, డాక్టర్ గిరీష, అన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

112మందికి వైద్య పరీక్షలు

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని రాయవారిపల్లె పంచాయతీలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 112మందికి వైద్య పరీక్షలు చేశారు. మందులు పంపిణీ చేశారు. అలాగే 32మందికి కళ్లద్దాలను అందజేశారు. శిబిరాన్ని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ సి.నాదమునిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. డాక్టర్ యల్లయ్య, వినాయక్, నాయకులు రెడ్డీశ్వరరెడ్డి, ముర్వత్‌బాషా, నాగరాజ ప్రసాద్, మునిరత్నం, సైఫుల్లా, ఆనంద, కిష్ట మూర్తి, రాజమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెద్దమల్లెలలో 320మందికి వైద్య పరీక్షలు

రొంపిచెర్ల: మండలంలోని పెద్దమల్లెలలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. 499మంది రోగులను సర్వే గుర్తించి, వారిలో 320మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ తెలిపారు. 35మందికి మెరుగైన వైద్య పరీక్షల నిమిత్తం పెద్దాస్పత్రులకు రెఫర్ చేసినట్టు చెప్పారు. తొలుత శిబిరాన్ని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ రాజేంద్ర, వైస్ ఎంపీపీలు నూలు రెడ్డెప్ప, విజయశేఖర్, సర్పంచులు రమణయ్య, నాగిరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు దేవులపల్లె హరినాధరెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్, భాస్కర్‌రెడ్డి, ప్రేమానందం, ఆరోగ్య కార్యకర్త సుమిత్ర, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు నియోజకవర్గం

మారేడుపల్లె సచివాలయంలో..

గంగవరం: మండలంలోని గంగవరం–3 (మారేడుపల్లె) గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ వెంకటరమణ, జెడ్పీటీసీ పార్వతి మాట్లాడారు. రోగులకు వైద్యాధికారులు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ చంద్రమ్మ, ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, వైద్యాధికారులు నారాయణస్వామి, మల్లికార్జునరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

238మందికి..

పెద్దపంజాణి: మండలంలోని అప్పినపల్లె జెడ్పీ హైస్కూలులో బుధవారం సర్పంచ్ సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మొత్తం 238మంది రోగులకు ప్రత్యేక వైద్యుల బృందం వైద్య పరీక్షలు చేసింది. ఏడుగురికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. అలాగే రోగులకు మందులు అందజేశారు. శిబిరాన్ని ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప ప్రారంభించి మాట్లాడారు.ఎంపీటీసీ చంద్రారెడ్డి, వైద్యాధికారులు సన్ని సంజయ్, యుగంధర్, టి.మురళి, ఎం.నందిని, ఎంపీడీఓ అబ్దుల్ రహీం, వైఎస్సార్ సీపీ నాయకులు రాజారెడ్డి, ధనంజయ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గౌనితిమ్మేపల్లెలో..

బైరెడ్డిపల్లె: మండలంలోని గౌనితిమ్మేపల్లెలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప శిబిరాన్ని పరిశీలించి డాక్టర్లతో మాట్లాడారు. వైద్యాధికారులు విజయ్‌చంద్ర, సర్పంచ్ చంద్రిక, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


పుంగనూరు: తూర్పు మొగశాలలో ప్రారంభిస్తున్న చైర్మన్, నాగభూషణం, రాజశేఖర్‌రెడ్డి


సోమల: శీలంవారిపల్లెలో జగనన్న సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు


పెద్దపంజాణి : కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ


సదుం: గాండ్లపల్లెలో నిర్వహించిన వైద్య శిబిరం


పులిచెర్ల : కళ్లద్దాలను పంపిణీ చేస్తున్న రెడ్డీశ్వరరెడ్డి


రొంపిచెర్ల : కార్డులను పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి


బైరెడ్డిపల్లె: గౌనితిమ్మేపల్లెలో...

క్లుప్తంగా

గడ్డికోత యంత్రాల పంపిణీ


గడ్డికోత యంత్రాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ రెడ్డెప్ప, ప్రజాప్రతినిధులు

పెద్దపంజాణి: ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న వ్యవసాయ యంత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఎస్. రెడ్డెప్ప కోరారు. బుధవారం స్థానిక పశువైద్యశాలలో రైతులకు సబ్సిడీపై 31 గడ్డికోత యంత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఏడీ రవికుమార్, పశువైద్యాధికారులు సరిత, వినిత, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బాగా రెడ్డి, నాయకులు జాఫర్, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

నేటి నుంచి విధుల బహిష్కరణ

పుంగనూరు: కోర్టు ఫీజుల పెంపును నిరసిస్తూ న్యాయవాదులు గురువారం నుంచి విధులు బహిష్కరించనున్నట్టు స్థానిక న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు గల్లాశివశంకర్‌నాయుడు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, వెల్ఫేర్ స్టాంపులను బార్ కౌన్సిల్ రూ.20లకు పెంచిందని, దీనిని నిరసిస్తూ ఈనెల 14వ తేదీ వరకు విధులు బహిష్కరిస్తున్నట్టు చెప్పారు. తక్షణమే స్టాంపుల ధరను తగ్గించాలని లేనిపక్షంలో ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు.

ఫేక్ ఫేస్‌బుక్ ఖాతాలతో దుష్ప్రచారం

- పోలీసులకు 'వైఎస్సార్ సీపీ యూత్' ఫిర్యాదు


సీఐ చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్ సీపీ యూత్ నాయకులు

పలమనేరు: పట్టణానికి చెందిన కొందరు ఫేక్ ఫేస్‌బుక్ ఖాతాలతో స్థానిక వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులను లక్ష్యంగా చేసుకుని వారి వ్యక్తిగత విషయాలపై దుష్ప్రచారం చేస్తున్నారని, వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానిక వైఎస్సార్‌సీపీ యూత్ నాయకులు ప్రసాద్‌రెడ్డి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫేక్ ఖాతాలతో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై సాంకేతిక పరిజ్ఞానం సాయంతో గుర్తించి చర్యలు తీసుకుంటామని సీఐ చంద్రశేఖర్ తెలిపారు.

పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అటవీ సిబ్బంది

రామకుప్పం: మానవాళి మనుగడ పర్యావరణ పరిరక్షణపై ఆధారపడి ఉందని, దీనికి అందరూ కృషి చేయాలని అటవీ శాఖాధికారులు పిలుపునిచ్చారు. వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా బుధవారం రామకుప్పం, సింగసముద్రం, బల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కుప్పం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వైసీ.రెడ్డి పర్యవేక్షణలో పర్యావరణ పరిరక్షణ–ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అటవీ సంపదను, వన్యప్రాణులను కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎఫ్‌బీఓలు జబీవుల్లా, హరిబాబు, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పుంగనూరు: పట్టణంలోని గూడూరుపల్లె వద్ద ఉన్న ఐటీఐ కళాశాలలో వివిధ ట్రేడ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, కళాశాలలో డీజిల్ మెకానిక్, ఫ్యాషన్ టెక్నాలజి, వెల్డర్ కోర్సులు ఉన్నాయని, పదోతరగతి, ఇంటర్ పాస్/ఫెయిల్ అయిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పంపాలన్నారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

పుంగనూరు విద్యార్థి ప్రతిభ


అభివన తేజారెడ్డి

పుంగనూరు: స్థానిక రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమిలో 6వ తరగతి చదువుతున్న అభివన తేజారెడ్డి వైట్‌హాట్ జూనియర్ స్టాఫ్ట్‌వేర్ కోర్సులో ప్రతిభ కనబరిచి అవార్డు అందుకున్నాడు. బుధవారం అకాడమి డైరెక్టర్ చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, ముంబైకు చెందిన ఓ సంస్థ నిర్వహించిన సాఫ్ట్‌వేర్ ఫుల్ స్టాక్ డెవలప్ కోర్సు స్టెప్–2 పరీక్షల్లో దేశ స్థాయిలో అభివన తేజారెడ్డి మొదటి బహుమతి సాధించాడని పేర్కొన్నారు. అతడిని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.